విలేకరులు కావలెను
ఆంధ్ర తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాలలో
జిల్లాల వారీగా స్టాప్ రిపోర్టర్స్, మండల
రిపోర్టర్, కంట్రిబ్యూటర్స్, యాడ్ ఎగ్జిక్యూటివ్స్, కావలెను
తెలుగు భాషపై అవగాహన, వార్తలు రాయగల సత్తా
ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
JBN NEWS 24/7
MOBILE : 8886090199, 9885211993,

అనంత ప్రభ
తెలుగు దిన పత్రిక
అనంతపురం
శ్రీ సత్యసాయి
5
మంగళవారం 09 డిసెంబర్ 2025

# మంత్రి సత్యకుమార్ ఔదార్యం!

- 11న మధ్యప్రదేశ్ సీఎం శ్రీ మోహన్ యాదవ్ చేతులమీదగా 2వేల మంది విద్యార్థులకు ఉచిత సైకిళ్ల పంపిణీ
- మంత్రి కుమార్తె పేరుతో నిర్వహించే 'సంస్కృతి' సేవా సంస్థ ద్వారా రూ.98 లక్షలు వ్యయం!
- నిరుద్యోగ యువతీ యువకులకు సివిల్స్, బ్యాంకింగ్ రంగాలలో ఉచిత శిక్షణ



ధర్మవరం, డిసెంబర్ 8 (అనంత ప్రభ)
రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ సత్యకుమార్ యాదవ్ ప్రజాప్రతినిధిగా ధర్మవరం నియోజకవర్గ అభివృద్ధికి కృషిచేస్తూనే.. తాను స్వయంగా 15 ఏళ్ల నుంచి నడిపే 'సంస్కృతి సేవా సమితి' తరపున విద్యార్థులు, నిరుద్యోగుల అభ్యున్నతికి కూడా బాటలు వేస్తున్నారు. ఈ క్రమంలో ధర్మవరం నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతి చదివే సుమారు 2వేల మంది విద్యార్థినీ విద్యార్థులకు ఉచితంగా సైకిళ్లను అందచేయబోతున్నారు. మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ చేతులమీదగా ధర్మవరం పట్టణంలో విద్యార్థులకు గురువారం ఉచిత సైకిళ్ల పంపిణీ కార్యక్రమం జరగనుంది. ఈ కార్యక్రమంలో భాజపా అగ్రనేతలు పాల్గొనబోతున్నారు. ఈ సైకిళ్ల కొనుగోలుకు వైద్య ఆరోగ్య శాఖ శ్రీ సత్యకుమార్ యాదవ్ నేతృత్వంలోని సంస్కృతి సేవా సమితి సుమారు రూ.98 లక్షల వరకు వ్యయం చేసింది. ఇదే నియోజకవర్గంలో 41 ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పదో తరగతి విద్యార్థులు పబ్లిక్ పరీక్షలు రాసేందుకు 2,087 మందికి అవసరమైన ఫీజు కింద రూ.2,60,875ను జిల్లా విద్యా శాఖ ద్వారా సదరు పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు మంత్రి గత వారం చెల్లించారు. అలాగే ధర్మవరంలోని 6 ప్రభుత్వ పాఠశాలల్లో మరుగుదొడ్లను రూ.35 లక్షలతో నిర్మించారు.

సేవా కార్యక్రమాల పరంపరలి

సత్యకుమార్ తన కుమార్తె సంస్కృతి పేరుతో ఏర్పాటుచేసిన సేవా సమితి ద్వారా గత 15 ఏళ్ల నుంచి రకరకాల సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఎమ్మెల్యేగా గెలిచినప్పటి నుంచి సేవా కార్యక్రమాలను ధర్మవరం నియోజకవర్గానికి కూడా విస్తరింప చేశారు. గడిచిన 18 నెలల్లో విద్య, వైద్య రంగాల అభివృద్ధికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నారు. నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగాలు కల్పించేందుకు కృషిచేస్తున్నారు. స్వచ్ఛమైన తాగునీటి సౌకర్యాలు మెరుగుపరిచారు.

సివిల్స్, గ్రూపు-1, ఇతర పోటీ పరీక్షలకు ఉచిత శిక్షణలి

సేవా సమితి ద్వారా ధర్మవరం నియోజకవర్గానికి చెందిన బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చెంది డిగ్రీ పూర్తి చేసిన వారిలో ఉత్తమ ప్రతిభ కలిగిన సుమారు 25 మందిని ధర్మవరంలోనే సివిల్స్ పోటీ పరీక్షలకు సిద్ధం చేస్తున్నారు. రెండేళ్ల కాల పరిమితితో ఓ కోచింగ్ సంస్థ ద్వారా ఈ శిక్షణ కార్యక్రమాలు కిందటేడాది సెప్టెంబరు నుంచి ప్రారంభమయ్యాయి. ఉచిత శిక్షణ, అన్ని ఖర్చుల కింద కలిపి రెండేళ్లకు కలిపి సుమారు కోటి వరకు వ్యయమవుతుంది.

4,406 మందికి ఉద్యోగాల కల్పన!

ధర్మవరం నియోజకవర్గంలో కొద్దికాలం కిందట సంస్కృతి సేవా సమితి ద్వారా నిర్వహించిన 'మెగా జాబ్ మేళా' కార్యక్రమంలో 2,400 మంది ఉద్యోగాలు పొందారు. అలాగే స్కిల్ డెవలప్మెంటు ఆఫ్ ఆంధ్రప్రదేశ్ వారితో కలిపి ప్రతినెలా నిర్వహించిన మెగా జాబ్ మేళాల ద్వారా మరో 2,066 మందికి ఉద్యోగాలు లభించాయి. మరోవైపు నంద్యాల కేంద్రంగా ఎంపికచేసిన యువతీయువకులకు బ్యాంకింగ్ ఉద్యోగాల సాధన కోసం శిక్షణ ఇప్పిస్తున్నారు

మంచినీటి సౌకర్యంలి

సంస్కృతి సేవా సమితి ద్వారా పాఠశాలలు, హాస్టళ్లలో 50 ఎల్పీహెచ్ ఆర్ఓ వాటర్ ప్లాంట్స్ను ఏర్పాటుచేశారు. ధర్మవరంలోని పోతుకుంట బీసీ కాలనీలో 2500 ఎల్పీహెచ్ సామర్థ్యంతో, కేతిరెడ్డి కాలనీలో 1000 ఎల్పీహెచ్ సామర్థ్యంతో ఆర్ ఓ ప్లాంట్లను రూ.20 లక్షల వ్యయంతో ఏర్పాటుచేశారు. అలాగే ధర్మవరంలోనే మంచినీరు కోసం 5 వాటర్ ఏటీఎంలను రూ.15 లక్షలతో సమకూర్చారు.

ఆయుర్వేద కళాశాల ఏర్పాటుకు కృషి

ఈ క్రమంలోనే మంత్రి సత్యకుమార్ యాదవ్ మహాత్మా జ్యోతిభాపూలే పాఠశాల, ఆయుర్వేద వైద్య కళాశాలల ఏర్పాటు, మరిన్ని ప్రతిష్ఠాత్మక విద్యా సంస్థల ఏర్పాటుకు ప్రయత్నాలు చేస్తున్నారు .ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అదనపు తరగతి గదుల నిర్మాణం ,ఇతర విద్యాసంస్థలలో మౌళిక సదుపాయాల కల్పన తగిన సిబ్బంది ఉండేలా మంత్రి చర్యలు తీసుకుంటున్నారు. ప్రత్యేక వైద్య శిభిరాలను కూడా నిర్వహిస్తున్నారు

## అనారోగ్య కారణాలతో ఓ మహిళ చనిపోతే కన్న కొడుకులు లాగా నిలిచిన అనంతపురం త్రీ టౌన్ పోలీసులు



అనంతపురం, డిసెంబర్ 8 (అనంత ప్రభ)
శ్రీసత్యసాయి జిల్లా లేపాక్షి మండలానికి చెందిన వెంకటలక్ష్మి (47) ఎన్నో రోజులుగా తీవ్రమైన అనారోగ్యంతో జీవన పోరాటం చేస్తున్నారు. పేదరికం మధ్య ఆమెకు ఒకే ఆధారంబెంగళూరులో కూలీ పనులు చేసి తల్లిని నిలబెట్టాలనే తపనతో బ్రతికే ఇద్దరు కుమారులు. వారిలో పెద్ద కుమారుడు వెంకటేశ్వర్లు అమ్మకు మెరుగైన చికిత్స దొరకాలని ఆశిస్తూ అనంతపురానికి తీసుకువచ్చాడు.

చికిత్స పూర్తయి, తమ స్వగ్రామమైన లేపాక్షికి తిరిగి వెళ్లేందుకుగా నిన్న రైల్వే స్టేషన్లో ఎదురుచూస్తున్న సమయంలో, దురదృష్టవశాత్తూ వెంకటలక్ష్మి ఆరోగ్యం ఒక్కసారిగా క్షీణించి ఆమె అక్కడికక్కడే మృతి చెందింది. తల్లిని కోల్పోయిన బాధతో విలవిలలాడుతున్న కుమారుడు మద్యం సేవించిన స్థితిలో ఉండటంతో ఏం చేయాలో తెలియక పూర్తిగా నిస్సహాయ స్థితిలో ఉండిపోయాడు. దిక్కుతోచని పరిస్థితిలో అతని ఆశ్రయం డయల్ 100 మాత్రమేనని భావించా కాల్ చేశాడు.

అతని మనోవేదనను అర్థం చేసుకున్న అనంతపురం త్రీ టౌన్ సి.ఐ రాజేంద్రనాథ్ యాదవ్ ఆధ్వర్యంలో పోలీసులు అర్ధరాత్రి ఒకటిగంట సమయంలోనే రైల్వే స్టేషన్కు వచ్చి కేవలం విధి కాదుమానవత్వం, కన్న కొడుకులు లాగా ప్రేమతో ముందుకొచ్చారు. తల్లిని కోల్పోయిన కుమారుడిని ఆదరించి ధైర్యం చెప్పి, పరిస్థితిని స్వయంగా తమ భుజాలపై తీసుకున్నారు.

పోలీసులు మానవీయ స్పందనలో అంబులెన్స్ను స్వయంగా ఏర్పాటు చేసి, కుటుంబ సభ్యుల్లా ముందడుగు వేశారు. వెంకటలక్ష్మి గారి మృతదేహాన్ని ఆమె స్వగ్రామానికి గౌరవపూర్వకంగా పంపించారు. ఆ క్షణంలో ఆ కుటుంబానికి నిజమైన బంధువులు ఎవరో అంటే పోలీసులే.

తల్లిని కోల్పోయి కన్నీరు మున్నీరు అయ్యిన కుమారులు, బంధువులు హృదయపూర్వకంగా స్పందిస్తూ

మా కష్ట సమయంలో మా కుటుంబంలా, కన్న కొడుకుల్లా నిలిచిన పోలీసులకు ఎప్పటికీ రుణపడి ఉంటాం
అని భావోద్వేగంతో కృతజ్ఞతలు తెలిపారు.

ఈ ఘటన మరోసారి నిరూపించింది
పోలీసు యూనిఫారమ్లో కేవలం విధి కాదు%ॐ% మానవత్వం, మనసు, ప్రేమ కూడా ఉంటాయనేవి స్పష్టమయ్యాయి

## ఉరవకొండ తహశీల్దార్ కార్యాలయం ఎదుట వైఎస్సార్సీపీ రైతు విభాగం నేతల ధర్నా

ఉరవకొండ, డిసెంబర్ 8 (అనంత ప్రభ)
ఉరవకొండ తహశీల్దార్ కార్యాలయం ఎదుట సోమవారం వైఎస్సార్సీపీ రైతు విభాగం నేతలు, రైతులతో కలిసి ధర్నా నిర్వహించారు. ప్రస్తుత సీజన్లో పండించిన పంటలకు గిట్టుబాటు ధర లభించడం లేదని, ముఖ్యంగా మార్కెట్లో మొక్కజొన్న ధరలు కుంగిపోయి రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు ఆందోళన వ్యక్తం చేశారు.

రైతుల ఆవేదన – రైతులు మాట్లాడుతూ
ఈ సీజన్లో మొక్కజొన్న మంచి దిగుబడి వచ్చినప్పటికీ, మార్కెట్ ధరలు రికార్డు స్థాయిలో పడిపోయాయని,
ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలు ప్రారంభం కాకపోవడంతో, వారిని మధ్యవర్తుల లాకాలు వినవలసి వస్తోందని,
అదనపు రవాణా, నిల్వ ఖర్చులు రైతులను మరింత ఇబ్బందులకు గురి చేస్తున్నాయని తెలిపారు.
కొన్ని ప్రాంతాల్లో మొక్కజొన్నకు క్వింటాల్కు 700%-%800 రూపాయలకే కొనుగోలు జరుగుతుందని, ఇది ఉత్పత్తి వ్యయానికీ సరిపోనంత తగ్గ ధర అన్నారు.

నేతల ధ్వని
వైఎస్సార్సీపీ రైతు విభాగం నాయకులు మాట్లాడుతూ
రైతు సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రత్యేకంగా పనిచేస్తున్నప్పటికీ, స్థానిక స్థాయిలో పంట కొనుగోలు చర్యలు ఆలస్యం కావడం రైతులకు నష్టమవుతోందని పేర్కొన్నారు.
"రైతు పండించిన పంటకు తగిన ధర కల్పించడం ప్రభుత్వ బాధ్యత. కొనుగోలు కేంద్రాలు తక్షణమే తెరుచుకోవాలి" అని వారు డిమాండ్ చేశారు.

వినతిపత్రం అందజేత



తదనంతరం నేతలు, రైతులు కలిసి తహశీల్దార్కు వినతిపత్రం అందజేశారు. అందులో
మొక్కజొన్నను వెంటనే ప్రభుత్వం కొనుగోలు చేయాలి
ఎం ఎస్ పి ప్రకారం గిట్టుబాటు ధర ప్రకటించాలి
కొనుగోలు కేంద్రాలను తక్షణమే ప్రారంభించాలి
మార్కెట్లో మధ్యవర్తుల దుస్సాహసాలను అదుపులో పెట్టాలి
అనే కీలక అంశాలను చేర్చారు.

అధికారుల స్పందన
వినతిపత్రం స్వీకరించిన తహశీల్దార్ రైతుల సమస్యలను పై అధికారులకు నివేదిస్తామని హామీ ఇచ్చారు. కొనుగోలు ప్రక్రియ త్వరలో ప్రారంభం కావాల్సిందిగా అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

రైతుల ఏకగ్రీవ నిర్ణయం
సమస్య పరిష్కారం త్వరగా లభించకపోతే మండలవ్యాప్తంగా మరింత పెద్ద ఎత్తున నిరసనలు చేపడతామని రైతులు ప్రకటించారు.

## మూడవ డివిజన్ లోపరిశుభ్రత లేక ప్రజలు ఇక్కట్లు కందుకూరు బోయ నాగరాజు (తెలుగుదేశం యూనిట్ ఇంచార్జ్)

అనంతపురం, డిసెంబర్ 8 (అనంత ప్రభ)
అనంతపురం మూడవ డివిజన్ తెలుగుదేశం యూనిట్ ఇంచార్జి (తారకరామకోట్టాలా) కందుకూరి బోయ నాగరాజు న మూడో డివిజన్ తెలుగుదేశం పార్టీ యూనిట్ ఇంచార్జ్ అనంతపురం అర్బన్ శాసనసభ్యులు శ్రీ దగ్గుబాటి వెంకటేశ్వర ప్రసాద్ గారి ఆదేశాల ప్రకారం మూడు రోజుల నుండి మూడో డివిజన్ అంతా ప్రజల క్షేమ సమాచారాలు తెలుసుకుంటూ డివిజన్ అంతా కలియ తిరుగుతున్నాం డివిజన్లో ప్రతి ఒక్కరు శానిటేషన్ గురించి మాకు రిపోర్ట్ చేస్తున్నారు. కాలువలు సరిగ్గా శుభ్రం చేయడం లేదని రోడ్ల వెంటచెత్త సరిగ్గా నూకడం లేదని అంత మా కంప్లైంట్ చేశారు మేము ఈరోజు సోమవారం గ్రీవెన్స్ డే సందర్భంగా నగరపాలక సంస్థ కార్యాలయం వెళ్లి కమీషనర్ బాలస్వామిని కలిసి వినతి పత్రం సమర్పించడం జరిగినది కమిషనర్ గారితో సార్ ఇప్పుడు ఉండే స్టాఫ్ అంతా వైయస్సార్ పార్టీకి అనుకూలంగా వారి గైడెన్స్ లో పనిచేస్తున్నారు అని చెప్పినాము వారు ప్రజల మాట వినడం లేదని ఎవరైనా పని చేయమని చెబితే వారి మీద తిరుగబడుతున్నారని కూటమి ప్రభుత్వానికి చెడ్డ పేరు వచ్చే విధంగా ప్రవర్తిస్తున్నారని మేము కంప్లైంట్ చేయడం జరిగినది కమిషనర్ గారు మొత్తం విని సానుకూలంగా స్పందించి



వెంటనే మీ సమస్య తీర్చుతామని మాకు భరోసా ఇవ్వడం జరిగింది తర్వాత మొన్న కురిసిన తుఫాన్ల వల్ల చిన్న చిన్న గుంతల్లో నీళ్లు నిలబడుతున్నాయి వాటి వల్ల దోమలు విపరీతంగా ఉత్పత్తి అయ్యి ప్రజలకు విష జ్వరాలు వచ్చే కి తోడ్పడుతున్నాయని కావున మా మూడో డివిజన్ అంతా ఫాగింగ్ చేయవలసిందిగా కోరడం జరిగింది కమిషనర్ గారు స్పందించి మాకు సానుకూలంగా త్వరలోనే మీ ఏరియాలో ఫాగింగ్ చేపిస్తానని చెప్పడం జరిగింది మేము కమీషనర్ గారికి ధన్యవాదాలు తెలిపిన
ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు కందుకూరి బోయ నాగరాజు మహమ్మద్ రఫీ ఎస్ గోపాల్ ఎస్ హాజీ భాష తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు

## యాడికిలో ఘనంగా శ్రీ అయ్యప్ప స్వామి గ్రామోత్సవం

యాడికి, డిసెంబర్ 8 (అనంత ప్రభ)
యాడికి మండల కేంద్రంలోని అయ్యప్ప స్వామి ఆలయంలో సోమవారం నిర్వహించిన గ్రామోత్సవం భక్తి, ఆచార వ్యవహారాలతో అద్భుతంగా జరిగింది. స్థానిక అయ్యప్ప స్వామి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ఉత్సవాలకు యాడికి, పరిసర గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలి వచ్చి స్వామి వారి దర్శనం చేసుకున్నారు. తెల్లవారుజాము నుంచే ఆలయ పరిసరాలు భక్తులతో నిండిపోవడంతో యాడికి గ్రామం పండుగ వాతావరణంలో నిండిపోయింది. ఆలయంలో అయ్యప్ప మాలధారుల స్వామియే శరణం అయ్యప్ప నినాదాలతో మారుమ్రోగాయి. ఆ తరువాత ప్రత్యేక అభిషేకం, అలంకారం, మహానైవేద్యం, మహాదీపారాధన ఘనంగా జరిగింది. ఆలయ అర్చకులు నాగరాజ స్వామి సంప్రదాయ విధానాల ప్రకారం పూజలు నిర్వహించగా, భక్తులంతా శ్రద్ధగా పాల్గొన్నారు. సాయంత్రం ప్రత్యేక వాహనంలో అలంకరించిన స్వామి వారిని మండల కేంద్రంలోని పురవీధుల గుండా 108 దీపాలతో చిన్నారుల శోభాయాత్ర ఈ ఉత్సవానికి ప్రధాన ఆకర్షణగా నిలిచింది. వందలాది





మంది దీపారాధనలో పాల్గొనడంతో ఆ ప్రాంతం ఆధ్యాత్మిక కాంతులతో కళకళలాడింది. గ్రామోత్సవం సందర్భంగా స్థానిక కళాబృందాల ప్రదర్శనలు భక్తులను ఆకట్టుకున్నాయి. గ్రామోత్సవం అనంతరం మండల కేంద్రానికి చెందిన కోట నిర్మలమ్మ షణ్ముఖ రెడ్డి దంపతుల ఆధ్వర్యంలో అయ్యప్ప భక్తులకు రాత్రికి బిక్ష ఏర్పాటు చేశా-రు

## నాగరాజు మరణం సిపిఐ పార్టీ కి తీరని లోటు

శింగనమల, డిసెంబర్ 8 (అనంత ప్రభ)
అనంతపురం రూరల్ నాగరాజు మరణం సిపిఐ పార్టీ కి తీరని లోటు అని చేతివృత్తిదారుల సమాఖ్య రాష్ట్ర కార్యవర్గ అధ్యక్షులు సి లింగమయ్య పేర్కొన్నారు. సోమవారం మైలమ్మ కాలనీ యందు సి వి హరికృష్ణ అధ్యక్షత సంతాప సభ నిర్వహించారు. ఈ సంతాప సభలో చేతి వృత్తిదారుల సమాఖ్య రాష్ట్ర కార్యవర్గ అధ్యక్షులు సి లింగమయ్య ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ...బి కే ఎస్ మండలం చాకలి ఐలమ్మ శాఖ కార్యదర్శి రజక యు సి నాగరాజు అకాల మరణం జరిగిందన్నారు. ఐలమ్మ కాలనీ శాఖ కార్యదర్శిగా నాగరాజు సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి బండి రామకృష్ణ, సిపిఐ జిల్లా సమితి సభ్యులు బంగారు భాష, సి. నాగప్ప చేతివృత్తిదారుల సమాఖ్య నాయకులు కాలనీ ప్రజలు పెద్ద ఎత్తున హాజరై నాగరాజు గురించి వారు మాట్లాడుతూ... భవిష్యత్తులో నాగరాజు కుటుంబానికి సిపిఐ మరియు చేతి వృత్తిదారుల సమాఖ్య రజక వృత్తిదారుల సమాఖ్య అందరూ అండగా ఉంటారని




తెలియజేశారు. అనంతరం నాగరాజు చిత్రపటానికి పూలమాలలు వేసి నాయకులు కాలనీ ప్రజలు ఘనంగా నివాళులర్పించారు . ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు టిసి భూషణ, విశ్వబ్రాహ్మణలక్ష్మీనారాయణ, , ఐలమ్మ కాలనీ నాయకులు ఆటో ఆది, చిన్న నారాయణస్వామి, బాల వెంకటేశు, లక్ష్మీనారాయణ, బికేస్ మాజీ ఉపసర్పంచ్ సివి లలిత గౌరవఅధ్యక్షులు ఈశ్వరమ్మ జయప్ప, ఓబులేసు, వీర నారప్ప, నరసింహులు, సీనా, రామకృష్ణ, లడ్డు, అన్నదమ్ములు మల్లయ్య, మల్లు శివ తదితరులు పాలుగోన్నారు.

## పవన్ కల్యాణ్‌కు అభినవ కృష్ణదేవరాయ బిరుదు



యాడికి, డిసెంబర్ 8(అనంత ప్రభ)

ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కు అరుదైన గౌరవం దక్కింది. కర్ణాటక రాష్ట్రంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం ఉడిపిలో జరిగిన బృహత్ గీతోత్సవ వేడుకలో పుట్టిగే శ్రీకృష్ణ మఠాధిపతి శ్రీ సుగుణేంద్ర తీర్థ స్వామీజీ పవన్ కళ్యాణ్ కు అభినవ కృష్ణదేవరాయ బిరుదును ప్రదానం చేశారు. ప్రత్యేక సత్కార కార్యక్రమంలో స్వామీజీ చేతుల మీదుగా పవన్ కల్యాణ్ ఈ బిరుదును అందుకున్నారు. ఉడిపి మఠం నుంచి వచ్చిన ఈ గౌరవం పవన్ కల్యాణ్ రాజకీయ, ఆధ్యాత్మిక ప్రయాణానికి మరో గుర్తింపుగా నిలిచిందని యాడికి జనసేన మండల కన్వీనర్ కోడి సునీల్ కుమార్ తెలిపారు

## అయ్యప్ప భక్తులకు బిక్ష ఏర్పాటు చేసిన ఎస్ ఈ సి మెంబెర్ బొంబాయి రమేష్ నాయుడు



యాడికి, డిసెంబర్ 8 (అనంత ప్రభ)

యాడికి మండల కేంద్రంలోని శ్రీ అయ్యప్ప స్వామి ఆలయంలో గ్రామోత్సవం సందర్భంగా భక్తాదులకు మధ్యాహ్న బిక్షను వైఎస్ఆర్సిపి స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబెర్ బొంబాయి రమేష్ నాయుడు, ఎంపీపీ బొంబాయి ఉమాదేవి ఏర్పాటు చేశారు. మొదట స్వామి వారి ఆలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం దాదాపు 2000 మంది అయ్యప్ప భక్తులకు మధ్యాహ్న బిక్ష ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కాసా చంద్రమోహన్, ఎంపీటీసీ సభ్యులు వెంకటనాయుడు, గొడ్డుమర్రి రామమోహన్, అవుకు నాగరాజు, వైసీపీ నాయకులు చిట్టెంరెడ్డి బాల్ రెడ్డి, పొంతల కిట్టయ్య, నాగప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

## కోనాపురం గ్రామానికి చెందిన యువతి ఇద్దరు పిల్లలతో మిస్సింగ్



ఉరవకొండ, డిసెంబర్ 8 (అనంత ప్రభ)

ఉరవకొండ మండలం కోనాపురం గ్రామం నివాసి కురువ శోభ (25) తన భర్త కె. ఈశ్వరప్పతో ఇంట్లో జరిగిన గొడవ అనంతరం డిసెంబర్ 6, 2025 ఉదయం తన ఇద్దరు మగ పిల్లలతో కలిసి ఇంటి నుంచి బయటకు వెళ్లిపోయింది. అప్పటి నుంచి ఆమె ఆచూకీ తెలియలేదు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు ఉరవకొండ పోలీసులు కేసు నమోదు చేసి గాలింపు చర్యలు చేపట్టారు. శోభను లేదా ఆమె ఇద్దరు పిల్లలను ఎక్కడైనా గుర్తించిన వారు వెంటనే ఉరవకొండ పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి

## ఆంధ్ర, మహిళల క్రికెట్ టీం కెప్టెన్,ఆణిముత్యం, కుమారి, దీపికకు ఘనస్వాగతం



మడకశిర, డిసెంబర్ 8 (అనంత ప్రభ)

భారత క్రికెట్‌కు మెరిసిన నక్షత్రం కుమారి దీపికా భారత అంధ మహిళల క్రికెట్ టీమ్ కెప్టెన్ కుమారి దీపికా అంతర్జాతీయ స్థాయిలో భారత త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి దేశ ప్రజల ప్రశంసలు అందుకుంటోందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎంఎస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామితో కలిసి మడకశిరలో ఘనమైన అభినందన సభను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రి సవితమ్మ గారు హాజరయ్యారు. ముందుగా మడకశిర ప్రధాన వీధుల్లో భారీ ర్యాలీ నిర్వహించగా, అనంతరం కళాశాల మైదానంలో అభినందన సభ నిర్వహించారు. సభలో మంత్రి సవిత గారు మాట్లాడుతూ దీపికా మన అందరికీ ఆదర్శమన్నారు. "దృష్టిలోపం ఉన్నప్పటికీ దృఢ సంకల్పం, క్రమశిక్షణ, పట్టుదలతో ఏదైనా సాధించవచ్చని దీపికా నిరూపించింది. మడకశిర గర్వకారణమైన ఈ ముద్దుబిడ్డ ప్రపంచవ్యాప్తంగా భారతదేశ ప్రతిష్ఠను మరొకసారి నిలబెట్టింది" అని మంత్రి ప్రశంసించారు. దీపికా కృషికి గుర్తింపుగా ₹2,00,116 ఆర్థిక ప్రోత్సాహాన్ని ప్రకటించారు. క్రీడాకారుల అభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే, పల్లె సింధూర రెడ్డి, కలెక్టర్ శ్యామ్ ప్రసాద్, ఎస్పీ సతీష్ కుమార్, సినీ నటుడు సాయి కుమార్, కర్ణాటక స్వచ్ఛంద సంస్థల వ్యవస్థాపకులు మహంతేష్, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రాయల చెరువు పీహెచ్‌సీలో పి ఎం ఎస్ ఎం ఏ కార్యక్రమం



యాడికి, డిసెంబర్ 8 (అనంత ప్రభ)

జిల్లా మలేరియా అధికారి డి. ఓబులు ఆదేశాల మేరకు యాడికి మండలము రాయల చెరువు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హై రిస్క్ గర్భిణులకు ప్రత్యేక వైద్య సేవలు అందించారు. మెడికల్ ఆఫీసర్ డాక్టర్ దేవరాజన్, డాక్టర్ అప్పయ్య ఆధ్వర్యంలో గర్భిణులందరికీ పూర్తి స్థాయి ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. రక్తపరీక్షలు, బీపీ చెకప్ అవసరమైన మెడికల్ స్క్రీనింగ్ చేయడంతో పాటు సరైన పోషకాహారం తీసుకోవాలని సూచించారు. హై రిస్క్ గర్భిణులు డెలివరీ డేట్‌కు వారం ముందుగా ప్రభుత్వ ఆసుపత్రిలో అడ్మిట్ కావాలని, అత్యవసర పరిస్థితుల్లో 108 వాహన సేవలను తప్పనిసరిగా వినియోగించుకోవాలని వైద్యులు సూచించారు. ఈ కార్యక్రమంలో తాడిపత్రి మలేరియా సబ్‌యూనిట్ అధికారి శ్రీనివాసులు గర్భిణులకు వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత అలాగే డ్రైడే ఫ్రైడే పై అవగాహన కల్పించారు. ప్రముఖ పారిశ్రామికవేత్త రంజిత్ కుమార్ ఈ కార్యక్రమానికి హాజరైన గర్భవతులందరికి ఉచిత భోజన సౌకర్యం అందించడం విశేషం. ఈ కార్యక్రమంలో పిహెచ్ఎన్ గంగాదేవి, మేల్ సూపర్వైజర్ షబ్బీర్ అహ్మద్, ఏఎన్ఎంలు, ఎంఎల్‌హెచ్పీలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉద్యమ్ రిజిస్ట్రేషన్ అవగాహనకు డిఐసీ, డి ఆర్ డి ఎ సంయుక్త వర్క్‌షాప్



యాడికి, డిసెంబర్ 8 (అనంత ప్రభ)

జిల్లా పరిశ్రమల కేంద్రం (డిఐసీ) అనంతపురం మరియు డిఆర్డిఏ ఆధ్వర్యంలో ఉద్యమ్ రిజిస్ట్రేషన్ అవగాహన వర్క్‌షాప్ యాడికి మండల కేంద్రంలోని డి ఆర్ డి ఏ వెలుగు శ్రీ వెంకటేశ్వర మండల సమాఖ్య కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పారిశ్రామిక వేత్తలకు ఉద్యమ్ రిజిస్ట్రేషన్ ప్రాధాన్యత, ఉపయోగాలు, అలాగే పరిశ్రమల శాఖ అమలు చేస్తున్న వివిధ పథకాలపై అధికారులు విశదీకరించారు. వర్క్‌షాప్‌లో పిఎంఈజిపి (ప్రధానమంత్రి ఉద్యోగ కల్పనా పథకం) సబ్సిడీ విధానం, అర్హతలు, దరఖాస్తు ప్రక్రియతో పాటు పారిశ్రామిక వేత్తలకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న రాయితీలు, ప్రయోజనాలను అధికారులు వివరిస్తూ పాల్గొన్న వారికి మార్గనిర్దేశం చేశారు. చిన్న సూక్ష్మ మధ్యతరహా పరిశ్రమల అభివృద్ధికి ఉద్యమ్ రిజిస్ట్రేషన్ ఎంత కీలకపాత్ర పోషిస్తుందో వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల శాఖ సహాయ సంచాలకులు కే. రాజశేఖర్ రెడ్డి, ఇండస్ట్రియల్ అధికారులు పి. రవీంద్రనాథ్ రెడ్డి, ఎస్. భువనేశ్వరి, వై. నిశాంత్, ఈ. శ్రీనాథ్, అలాగే డి ఆర్ డి ఏ ఏపీఎం చంద్రశేఖర్ మరియు సిబ్బంది పాల్గొని అవగాహన కల్పించారు

## చేనేత కార్మికుల సమస్యలు పరిష్కరించండి



యాడికి, డిసెంబర్ 8 (అనంత ప్రభ)

చేనేత కార్మికుల సమస్యలను పరిష్కరించాలని యాడికి మండల తహసిల్దార్ ప్రతాప్ రెడ్డికి చేనేత కార్మికులు వినతి పత్రం అందజేశారు. యాడికి మండల కేంద్రంలోని శ్రీ శివలక్ష్మి చెన్నకేశవ స్వామి హ్యాండ్లూమ్ కో ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్ ఆధ్వర్యంలో చేనేత కార్మికులు ఉత్పత్తి చేసిన వస్త్రాలను విక్రయించే అవకాశం కల్పించడం, వారి సమస్యలను పరిష్కరించుకోవడం, ప్రభుత్వ పథకాల ద్వారా సామాజిక లాభాలు అందించడమే లక్ష్యంగా సంఘాన్ని ఏర్పాటు చేసుకున్నామని సొసైటీ ప్రమోటర్ పొట్టే గంగాధర్ అన్నారు. అయితే మా సొసైటీకి ప్రభుత్వ గుర్తింపు లభించేందుకు, 2024 నవంబర్ 28న జరిగిన సమావేశంలో చేనేత కార్మికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, పథకాల లభ్యత వంటి అంశాలను అధికారులతో చర్చించినప్పటికీ ఇప్పటికీ పరిష్కారం లభించలేదని, సంఘంలోని ప్రతి సభ్యుడు 1050 రూపాయలు చొప్పున 50 మంది సభ్యులు మొత్తం 52500 రూపాయల మొత్తాన్ని జిల్లా చేనేత శాఖ అధికారులు ఆదేశాల మేరకు ఏ డి సి సి బ్యాంకులో డిపాజిట్ చేశామని నేటి వరకు సంబంధిత అధికారులు ఈ సమస్యపై ఏ నిర్ణయం తీసుకోకపోవడంతో సంఘ సభ్యులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, కావున మా సంఘ సమస్యలను త్వరితగతిన పరిష్కరించి చేనేత కార్మికులకు న్యాయం చేయవలసిందిగా మండల తహసిల్దార్ గారు సంబంధిత అధికారులతో చర్చించి సమస్యను పరిష్కరించాలని వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గన్నే విశ్వనాథ్, పి చౌడప్ప, పి రామాంజనేయులు, పి గణేష్ తదితరులు పాల్గొన్నారు

## యాడికిలో ఘనంగా శ్రీ అయ్యప్ప స్వామి గ్రామోత్సవం



యాడికి, డిసెంబర్ 8 (అనంత ప్రభ)

యాడికి మండల కేంద్రంలోని అయ్యప్ప స్వామి ఆలయంలో సోమవారం నిర్వహించిన గ్రామోత్సవం భక్తి, ఆచార వ్యవహారాలతో అద్భుతంగా జరిగింది. స్థానిక అయ్యప్ప స్వామి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ఉత్సవాలకు యాడికి, పరిసర గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలి వచ్చి స్వామి వారి దర్శనం చేసుకున్నారు. తెల్లవారుజాము నుంచే ఆలయ పరిసరాలు భక్తులతో నిండిపోవడంతో యాడికి గ్రామం పండుగ వాతావరణంలో నిండిపోయింది. ఆలయంలో అయ్యప్ప మాలధారుల స్వామియే శరణం అయ్యప్ప నినాదాలతో మారుమ్రోగాయి. ఆ తరువాత ప్రత్యేక అభిషేకం, అలంకారం, మహానైవేద్యం, మహాదీపారాధన ఘనంగా జరిగింది. ఆలయ అర్చకులు నాగరాజ స్వామి సంప్రదాయ విధానాల ప్రకారం పూజలు నిర్వహించగా, భక్తులంతా శ్రద్ధగా పాల్గొన్నారు. సాయంత్రం ప్రత్యేక వాహనంలో అలంకరించిన స్వామి వారిని మండల కేంద్రంలోని పురవీధుల గుండా 108 దీపాలతో చిన్నారుల శోభాయాత్ర ఈ ఉత్సవానికి ప్రధాన ఆకర్షణగా నిలిచింది. వందలాది మంది దీపారాధనలో పాల్గొనడంతో ఆ ప్రాంతం ఆధ్యాత్మిక కాంతులతో కళకళలాడింది. గ్రామోత్సవం సందర్భంగా స్థానిక కళాబృందాల ప్రదర్శనలు భక్తులను ఆకట్టుకున్నాయి. గ్రామోత్సవం అనంతరం మండల కేంద్రానికి చెందిన కోట నిర్మలమ్మ షణ్ముఖ రెడ్డి దంపతుల ఆధ్వర్యంలో అయ్యప్ప భక్తులకు రాత్రికి బిక్ష ఏర్పాటు చేశారు




## సింగనమల ఎంపీడీవో కార్యాలయంలో రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ కు ఘన నివాళి...



శింగనమల, డిసెంబర్ 6 (అనంత ప్రభ)

మండల కేంద్రంలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఎంపీడీవో భాస్కర్ ఆధ్వర్యంలో , ఏవో నాగభూషణం రెడ్డి. డిప్యూటీ ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది, ఉపాధి హామీ సిబ్బంది అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మండల కన్వీనర్ మారుతి నాయుడు చిన్న జలాలపురం సుధాకర. ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది పంచాయితీ కార్యదర్శులు తిప్పేస్వామి , ఉపాధి హామీ టెక్నికల్ ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి సంఘాల ప్రవేశాన్ని నిషేధిస్తూ తీసుకొచ్చిన సర్కులర్ వెనక్కి తీసుకోవాలి



ఉరవకొండ, డిసెంబర్ 8 (అనంత ప్రభ)

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం తీసుకోచ్చిన విద్యా సంస్థలలోకి విద్యార్థి సంఘాల ప్రవేశాన్ని నిషేధిస్తూ తీసుకువచ్చిన సర్కులర్ ను వెనక్కి తీసుకోవాలని ఈరోజు అనంతపురం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో ఎన్ ఎస్ యు ఐ ఆధ్వర్యం లో ఏర్పాటు చేసిన రౌండ్ టేబుల్ సమావేశం లో పాల్గొని సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడుతున్న అల్ ఇండియా స్టూడెంట్స్ అసోసియేషన్ (ఏ. ఐ. ఎస్. ఏ) అనంతపురం జిల్లా ఉపాధ్యక్షులు భీమేష్ ,ఈ కార్యక్రమం లో నాయకులు నాని, వంశీ తదితరులు పాల్గొన్నారు.

## డిప్యూటీ ఎంపీడీవోకు సన్మానం



ఉరవకొండ, డిసెంబర్ 8 (అనంత ప్రభ)

విడపనకల్లు మండలం సచివాలయములకు డిప్యూటీ మండల పరిషత్ అభివృద్ధి అధికారి గుర్రం నందకుమార్ ని(ఆర్థిక మరియు వాణిజ్య పన్నుల శాఖ మంత్రి పి.ఎ ఉరవకొండ లోని గృహంలో పూల మాలతో సన్మానించారు.

స్వచ్ఛభారత్ మండల కో ఆర్డినేటర్లు , యం.జయప్రకాష్ గౌడ్ , వజ్రకరూర్ మండలం శివ శంకర్ , విడపకల్లు మండలం నుండి వన్నురప్ప నందకూమార్ జూనియర్ అసిస్టెంట్ స్థాయి నుండి దీప్తి ఎంపిడిఓ స్థాయి వరకు ఎదగడం జరిగిందన్నారు. ఆయన భవిష్యత్ లో మన ఉరవకొండ నియోజకవర్గం నకు మరిన్ని సేవలు చేసి ఉన్నత స్థాయి కి ఎదగాలని కోరుకుంటు నంద కుమార్ ని సన్మానించారు.. కార్యక్రమంలో ఉరవకొండ మేజరు గ్రామ పంచాయతీ శానిటరి మేస్రీ నాగరాజు , ఉరవకొండ మండల పరిషత్ ఆఫిసు సభార్డినేట్ ఆది నారాయణ ,తదితరులు పాల్గొన్నారు.

## కౌలు రైతులకు అన్నదాత సుఖీభవ అందజేయండి




ఉరవకొండ, డిసెంబర్ 8 (అనంత ప్రభ)

విడపనకల్ మండలం గ్రామంలో ఉన్న కౌలు రైతులందరికీ బ్యాంకు ద్వారా పంట రుణాలు అన్నదాత సుఖీభవ 20000 రూపాయలు పంట ఈ క్రాప్ నమోదు చేయాలి కోరుతూ సోమవారం తాసిల్దార్ కు వినతిపత్రం అందజేశారు.

విడపనకల్ మండలం గ్రామంలో కౌలు రైతులు కంది పప్పు సెనగ మిరప పంట సాగు చేసుకుని పెట్టుబడికి అప్పులు తెచ్చుకొని ప్రభుత్వం నుండి వస్తున్న పథకాలను కౌలు రైతులకు గుర్తింపు చేయాలని కౌలు రైతులందరికీ ఎరువులు విత్తనాలు పురుగుమందులు సిసిఆర్స్ కార్డు ఉన్నవారందరికీ బ్యాంకు ద్వారా పంట రుణాలు ఇవ్వాలి, పంట ఈ క్రాఫ్ నమోదు చేయాలి కోరుతున్నామని కౌలు రైతులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు ఏ రంగారెడ్డి, కౌలు రైతు సంఘం నియోజవర్గ కార్యదర్శి వెంకటేష్ ,కౌలు రైతు నాయకులు సుంకన్న, రామాంజనేయులు, శివమ్మ, సుంకన్న, సోమప్ప, రామాంజిని, దుర్గాప్ప తదితరులు పాల్గొన్నారు

## తరలించిన ఆసుపత్రిని గోళ్ళ గ్రామంలోనే కొనసాగించాలి



ఉరవకొండ, డిసెంబర్ 8 (అనంత ప్రభ)

కళ్యాణదుర్గం నియోజకవర్గం పరిధిలో గోళ్ళ గ్రామములో నిర్మించిన గవర్నమెంట్ ప్రభుత్వ ఆసుపత్రినీ ఈ హాస్పిటల్లో వాష్ రూమ్ లేదని ఒకే ఒక కారణంతో ఒకే ఒక రోజులోనే మెడిసన్ తో పాటు అన్ని అనంతపురం రూరల్ మండలం పరిధిలో ఉన్న కుర్రగుంట కు తరలించి ఐదు వేల జనాభా గల గొల్ల గ్రామ సమీపంలో ఉన్న సిబాయి పాత చెరువు స్థానికులకు వైద్య%శీ% దూరం చేశాడని ఈ ఆసుపత్రిని అక్రమ తరలి పోవడానికి కారకులైన డాక్టర్ సహకరించిన వారు పైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని గోళ్ళ గ్రామ ఆసుపత్రినీ తరలించినదానిని గోళ్ళగ్రామంలోనే కొనసాగించాలని ఎస్సీ ఎస్టీ జేఏసీ తాలూక అధ్యక్షులు చెలిమప్ప ఆధ్వర్యంలో కళ్యాణ్ దుర్గం ఆర్డీవో గారికి వినతి పత్రం ద్వారా తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ తిప్పేస్వామి నాగభూషణ రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు

## నాలుగు లేబర్ కోడ్ల్ రద్దు చేసే అంతవరకు అన్ని జిల్లా కేంద్రంలో డిసెంబర్ 1 నుండి 14 వరకు ప్రచార ఆందోళనలు

శింగనమల, డిసెంబర్ 8 (అనంత ప్రభ)

అనంతపురం జిల్లా సింగనమల మండల కేంద్రంలో తాసిల్దార్ కార్యాలయం నందు భవన నిర్మాణ సంక్షేమ పథకాలు అమలు చేయాలని పెండింగ్ క్లైమ్ లన్ని తక్షణమే పరిష్కరించాలని నాలుగు లేబర్ కోల్డ్ రద్దు చేసే అంతవరకు అన్ని జిల్లా కేంద్రంలో డిసెంబర్ 1 నుండి 14 వరకు ప్రచార ఆందోళనలు డిసెంబర్ 15న అన్ని జిల్లా కేంద్రంలో రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ప్రదర్శనలో ధర్నాలు చేపట్టడం జరుగుతుంది కాబట్టి భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు ని పునర్దరించాలని సంక్షేమ బోర్డులు పథకాలను నిలిపివేస్తూ గత ప్రభుత్వం తెచ్చిన జీవో 12 14 ఈ ప్రభుత్వం రద్దు చేయ-ంలేదు టిడిపి ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చినటువంటి హామీలు ఒకటి గత ప్రభుత్వం తెచ్చినటువంటి జీవో 12 14 రద్దు చేసి సంక్షేమ బోర్డుని పునర్దిరిస్తామని చెప్పడం జరిగింది ఇప్పటివరకు 18 నెలలు కావస్తున్న మన బోర్డ్ హుసే విస్మరిస్తుంది మా కార్మిక సంఘాలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు భవన నిర్మాణ కార్మికులు హెచ్చరిస్తున్నాం ఇట్లు ఎం ఎమ్మార్వో నెంబర్ అండ్ ఇవ్వడం జరిగింది

సింగనమల మండలంలో భవన నిర్మాణ కార్మిక సంఘం కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది ఈ కమిటీ కన్వీనర్



లక్ష్మీనారాయణ కోర్ట్ కన్వీనర్ మునయ్య కమిటీ సభ్యులు బోయ ముని సూరి ఓబురెడ్డి లక్ష్మి రంగయ్య రమేష్ మరియు అడాప్ట్ కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది ఐఎఫ్టియు అనుబంధ సంస్థ ఆధ్వర్యంలో జరిగింది

ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు ఏసు రత్నం ఐఎఫ్టియు జిల్లా కమిటీ సభ్యుడు ఏరి స్వామి అఖిల భారత రైతు కూలి సంఘం జిల్లా కమిటీ సభ్యులు రామాంజనేయులు మరియు తదితరులు పాల్గొనడం

## చిన్నారి జన్మదిన వేడుకలకు హాజరై ఆశీర్వదించిన ఏపి హెచ్ ఎస్ జి రాష్ట్ర కార్యదర్శి బాణా నాగేశ్వర్ రెడ్డి



తాడిపత్రి, డిసెంబర్ 8 (అనంత ప్రభ)

అనంతపురం జిల్లా తాడిపత్రి మండలంలోని ఎర్రగుంటపల్లి గ్రామంలో టంగుటూరి శివకుమార్ రెడ్డి మనవడి పుట్టినరోజు వేడుకల ఆహ్వానం మేరకు హాజరై ఆ చిన్నారిని ఆశీర్వదించిన ఆంధ్రప్రదేశ్ హిందుస్థాన్ స్కౌట్స్ అండ్ గైడ్స్ రాష్ట్ర కార్యదర్శి, మాజీ ఆలయ చైర్మన్ బాణా నాగేశ్వర్ రెడ్డి ఆయనతోపాటు జమ్మలమడుగు నియోజవర్గం నాయకులు నెమలి రాజారెడ్డి,కొండేటి లక్ష్మీనాయుడు, జిల్లా సమాచార హక్కు చట్టం ఉపాధ్యక్షుడు ఎన్ ఎం డి ఎస్ ఎస్ గౌరవ అధ్యక్షులు కోటేగంటి నబి రసూల్ పాల్గొని వారు ఇచ్చిన విందును స్వీకరించడం జరిగినది

## పోలీసుల వాహనాల తనిఖీలు




పుట్టపర్తి , డిసెంబర్ 8 (అనంత ప్రభ)

రోడ్డు సేఫ్టీ, ప్రజల భద్రత కోసం జిల్లాలోని ప్రధాన రహదారులు, జంక్షన్లు వద్ద పోలీసులు వాహనాల తనిఖీలు చేపట్టారు."ప్రజల భద్రత పోలీసుల ప్రధాన ధ్యేయం. నేరాలను అరికట్టడం, చట్ట ఉల్లంఘనలను నిరోధించడం కోసం జిల్లాలో వాహనాల తనిఖీలు ప్రతీరోజు నిర్వహిస్తున్నారు. ఈ తనిఖీలలో లైసెన్స్, రిజిస్ట్రేషన్... అలాగే హెల్మెట్, సీటు బెల్ట్ వినియోగం వంటి అంశాలను పరిశీలిస్తున్నారు. మద్యం సేవించి వాహనం నడిపినవారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నారు. ప్రజలు పోలీసుల తనిఖీలకు సహకరించాలని, వాహన పత్రాలను ఎప్పుడూ వెంట ఉంచుకోవాలని, అలాగే అనుమానాస్పద వాహనాలు లేదా వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు.

## ఈనెల 9, 10 తేదీలలో జిల్లాలో రాష్ట్ర ఆహార కమిషన్ గౌ.సభ్యురాలు గంజిమల దేవి

పుట్టపర్తి , డిసెంబర్ 8 (అనంత ప్రభ)

ఈనెల 9, 10 తేదీలలో జిల్లాలో రాష్ట్ర ఆహార కమిషన్ గౌ.సభ్యురాలు గంజిమల దేవి క్షేత్రస్థాయిలో పర్యటించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఏ.శ్యాంప్రసాద్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా పర్యటనలో భాగంగా అంగన్వాడి కేంద్రాలు, మధ్యాహ్న భోజన పథక పాఠశాలలు, చౌక దుకాణాలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ వసతి గృహాలలో న్యూట్రిషన్ కార్యక్రమాలు, హెల్త్ పారామీటర్ అమలు, ఇతరత్రా అంశాలు పరిశీలించడం జరుగుతుందన్నారు. ఆహార కమిషన్ సభ్యుల పర్యటనను సమన్వయం చేసుకొని అవసరమైన ఏర్పాట్లు చేయాలని జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగిందని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు

## ఉరవకొండలో ఉదయం 9 గంటల వరకూ దట్టమైన పొగమంచు - వాహనదారులకు ఇబ్బందులు

ఉరవకొండ, డిసెంబర్ 8 (అనంత ప్రభ)

ఉరవకొండ మండలం మరియు పరిసర గ్రామాల్లో సోమవారం ఉదయం తీవ్రమైన పొగమంచు నమోదైంది. ఉదయం 9 గంటలు అయ్యే వరకు దట్టమైన పొగమంచు కమ్ముకోవడంతో రహదారి ప్రయాణాలు తీవ్రంగా ప్రభావితమయ్యాయి. అలసటగా కదిలే వాహనాలు, ముందున్న దారి కనపడక డ్రైవర్లు ఇబ్బందులు పడిన పరిస్థితి చోటుచేసుకుంది. విజిబిలిటీ 10 నుండి 20 మీటర్లకు మాత్రమే తగ్గిపోయినట్లు స్థానికులు తెలిపారు. ముఖ్యంగా కోనాపురం, ఆమిద్యాల,రాకెట్లు తాండా, ఉరవకొండ టౌన్ పరిసరాల్లో పొగమంచు తీవ్రంగా నమోదు అయింది. చిన్న పిల్లలను పాఠశాలలకు తీసుకెళ్లే తల్లిదండ్రులు మరియు ఉదయం ఉ



ద్యోగాలకు వెళ్లే వారిని ఇది మరింత ఇబ్బంది పెట్టింది. అటు రవాణా శాఖ అధికారులు, ఇటు పోలీసులు డ్రైవర్లకు హెచ్చరికలు జారీ చేస్తూ, హెడ్లైట్లు ఆన్ చేసి, నెమ్మదిగా ప్రయాణించాలని సూచించారు. పొగమంచు పరిస్థితులు మరికొన్ని రోజులు కొనసాగే అవకాశమున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు







# ఈ కాండం రసం తాగితే.. యూరిక్ యాసిడ్ సమస్య తగ్గుతుంది..!

ఈ రోజుల్లో యూరిక్ యాసిడ్ స్థాయిలు పెరగడం తీవ్రమైన ఆరోగ్య సమస్యగా మారుతోంది. శరీరంలో యూరిక్ యాసిడ్ మోతాదులు పెరిగితే... అది సాధారణంగా కాలి బొటనవేలి ఎముకల మధ్యనో లేదా ఏ మోకాలు ప్రాంతంలోనో ఓ స్ఫటికంగా రూపొందుతుంది. అక్కడి ఎముకలతో ఒరుసుకుపోతూ.. తీవ్రమైన నొప్పి వస్తుంది. దీన్నే గౌట్ సమస్య అంటారు. మనం తీసుకునే ఆహారంలోని ప్యూరిన్స్ విచ్ఛిన్నం అయినప్పుడు యూరిక్ యాసిడ్ ఏర్పడుతుంది. శరీరంలో యూరిక్ యాసిడ్ ఉత్పత్తి పెరిగినా, విసర్జన సరిగా జరగకపోయినా అది రక్తంలో నిలిచిపోయి గౌట్‌కు దారి తీస్తుంది. దీర్ఘకాలం యూరిక్ యాసిడ్ మోతాదులు ఎక్కువగా ఉంటే.. గుండె, మూత్రపిండాలు, కాలేయం వంటి అవయవాలపై దుష్ప్రభావం చూపుతుంది.

యూరిక్ యాసిడ్ సమస్యకు చెక్ పెట్టడానికి ప్యూరిన్ అధికంగా ఉండే ఆహారాలకు దూరంగా ఉండాలని నిపుణులు సూచిస్తున్నారు. దీని స్థాయిలు తగ్గించడానికి మెడిసిన్స్ కూడా ఉన్నాయి. అయితే, మీరు యూరిక్ యాసిడ్ స్థాయిలను తగ్గించడానికి.. ఆయుర్వేద నివారణలు కూడా ప్రయత్నించవచ్చు.

తిప్పతీగ..

ఆయుర్వేదంలో వాడే అద్భుతమైన ఔషధ మొక్క తిప్పతీగ. సంస్కృతంలో దీన్ని అమృతవల్లి అంటారు. అంటే మరణం లేకుండా చేసేదని అర్థం. దీని ఆకులు, కాండం, పువ్వు, వేరు, విత్తనం... ఇలా మొక్క మొత్తం ఔషధగుణాలు నిండి ఉంటాయి. ఇందులో మినరల్స్, లవణాలు ఎక్కువగా ఉంటాయి. దీని ఔషధ గుణాలు చాలావరకు కాండం, ఆకుల్లో ఉంటాయి. ఈ సమర్థమైన యాంటీఆక్సిడెంట్‌గా పనిచేస్తుంది. రోగనిరోధకశక్తిని మెరుగుపరుస్తుంది. తిప్పతీగ యూరిక్ యాసిడ్, గౌట్ సమస్యకు చెక్ పెట్టడానికి అద్భుతమైన మూలిక, ఇది శరీరంలో పెరిగిన యూరిక్ యాసిడ్ స్థాయిలను న్యూట్రల్ చేతుంది.


తిప్పతీగ కాండం నుంచి సేకరించిన రసం.. గౌట్ సమస్యకు అద్భుతమైన ఔషధంలా పనిచేస్తుందని 2017లో జరిపిన ఓ అధ్యయనం స్పష్టం చేసింది. ఎందుకంటే ఇది శరీరంలో పెరిగిన యూరిక్ యాసిడ్ స్థాయిలను న్యూట్రల్ చేస్తుంది.

ఈ లాభాలు ఉంటాయి..

తిప్పతీగలో యాంటీ ఇన్ఫ్లమేటరీ, యాంటీ ఆక్సిడెంట్, యాంటీ స్పాస్మోడిక్, యాంటీ అలెర్జిక్, యాంటీ హెచ్ఐవి, యాంటీకాన్సర్ గుణాలు మెండుగా ఉంటాయి. కామెర్లు, మూత్ర సమస్యలు, చర్మ వ్యాధులు, మధుమేహం, రక్తహీనత, ఇన్ఫ్లమేషన్, అలర్జీలు.. ఇలా అనేక సమస్యల నివారణలో ఈ తీగని వాడతారు. తిప్పతీగ ఆకులతో చేసిన అరటీస్పూను పొడిని ఉదయం, రాత్రి భోజనం తరవాత నీళ్లలో కలిపి తీసుకుంటే డయాబెటిస్ కంట్రోల్‌లో ఉంటుంది. దీని ఆకులలో ప్రొటీన్, కాల్షియం, ఫాస్పరస్, ఫ్లేవనాయిడ్లు, ఆల్కలాయిడ్స్ , గ్లైకోసైడ్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి ఆరోగ్యానికి మేలు చేస్తాయి. డెంగీ, అలర్జీతో వచ్చే జ్వరాలన్నింటికీ తిప్పతీగ మంచి మెడిసిన్‌లా పని చేస్తుంది. కాడలతో సహా దీని ఆకుల్ని మెత్తగా నూరి, నీళ్లలో కలిపి జ్యూస్ / టీ రూపంలో ఖాళీ కడుపుతో తాగితే మంచి రిజల్ట్స్ ఉంటాయి.

ఎలా తీసుకోవాలి..?

తిప్పతీగ తాజా ఆకులు, కాండం తీసుకోని వాటిని రాత్రంతా నీటిలో నానబెట్టండి. ఉదయాన్నే గ్రైండ్ చేసి 1 గ్లాసు నీళ్లలో వేసి సగం అయ్యేవరకు మరిగించాలి. ఆ తర్వాత దీన్ని ఫిల్టర్ చేసి తాగొచ్చు. తాజా తిప్ప తీగను ఆకులతో పాటు దంచి, రసం తీసి తాగొచ్చు. ఎండించి పొడి రూపంలోనూ తీసుకోవచ్చు. చెంచాడు చూర్ణాన్ని వేడినీటిలో కలిపి గానీ కషాయంగా కాచుకొని గానీ తాగొచ్చు. కాండం, ఆకుల రసమైతే పావు కప్పు నుంచి అర కప్పు వరకు తీసుకోవచ్చు.



# 250 ఏళ్ల కంపెనీకి బ్రాండ్ అంబాసిడర్‌గా శ్రీలీల.. రెమ్యునరేషన్ ఎన్ని కోట్లంటే?





కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన మైసూర్ శాండల్ సోప్‌కు స్టార్ హీరోయిన్ తమన్నా భాటియాను బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించడంపై కన్నడ సీమ రగిలిపోతోన్న సంగతి తెలిసిందే. దాదాపు 6.2 కోట్ల పారితోషికంతో తమన్నాకు ఈ బాధ్యతను కట్టబెట్టింది సిద్ధరామయ్య ప్రభుత్వం. అయితే కర్ణాటకలో ఎంతో మంది ప్రముఖులు, ప్రతిభావంతులు ఉండగా పరాయి రాష్ట్రానికి చెందిన నటిని మైసూర్ శాండల్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించడం వివాదానికి దారి తీసింది. కర్ణాటక సంఘాలు, పార్టీలు, ప్రముఖులు ప్రభుత్వ తీరును తప్పుబడుతున్నారు. ఈ క్రమంలో కర్ణాటకకి చెందిన యువ కథానాయిక శ్రీలీల అదిరిపోయే ఆఫర్ అందుకున్నారు. ఈ వివరాల్లోకి వెళితే..

చేతినిండా సినిమాలతో శ్రీలీల బిజీ ప్రస్తుతం టాలీవుడ్‌లో బిజీగా ఉన్న హీరోయిన్ ఎవరంటే ఖచ్చితంగా వినిపించే పేరు శ్రీలీల. ధమాకాతో లైమ్ లైట్‌లోకి వచ్చిన ఈ ముద్దగుమ్మ ఆ తర్వాత భగవంత్ కేసరి, గుంటూరు కారం వంటి భారీ బడ్జెట్ సినిమాల్లో అవకాశాలు దక్కించుకుంది. ఇక పుష్ప 2లో కిస్సిక్ సాంగ్‌తో దేశాన్ని ఊపేసి నేషనల్ వైడ్ పాపులర్ అయ్యింది. అందం, అభినయం, డ్యాన్స్‌తో క్రేజీ ఆఫర్లు పట్టేస్తోంది. చాలా చిన్న వయసులోనే బాలీవుడ్ ఆఫర్ కూడా అందుకోవడంతో శ్రీలీల అదృష్టంపై సీనియర్ హీరోయిన్లు, అప్ కమింగ్ హీరోయిన్లు అసూయ పడుతున్నారు. ఏళ్లుగా నిరీక్షిస్తున్న తమ వల్ల కానిది శ్రీలీల ఈజీగా సాధిస్తోందని కుళ్లుకుంటున్నారు.

ఆషికి 3తో బాలీవుడ్‌లోకి బాలీవుడ్ స్టార్ హీరో కార్తీక్ ఆర్యన్ సరసన ఆషికి 3 అనే సినిమా ద్వారా బాలీవుడ్‌లో అడుగుపెడుతున్నారు శ్రీలీల. అనురాగ్ బసు ఈ చిత్రానికి దర్శకుడు. దీపావళి కానుకగా ఈ సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని మేకర్స్ భావిస్తున్నారు. దీనిలో భాగంగా శరవేగంగా సినిమాను పరుగులు పెట్టిస్తున్నాడు అనురాగ్. అయితే అషికి 3 ఇంకా సెట్స్ మీద ఉండగానే శ్రీలీల హిందీలో మరో ఆఫర్ అందుకున్నట్లుగా వార్తలు వస్తున్నాయి. మరో స్టార్ హీరో సిద్ధార్ధ్ మల్హోత్రా సరసన శ్రీలీల ఆడిపడనుందట. ఆనంద్ ఎల్ రాయ్ ఈ సినిమాను నిర్మిస్తుండగా.. రాజ్ సాండియాలా దర్శకత్వం వహిస్తారని బీటౌన్ టాక్. అయితే దీనిపై అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది. ఇక తెలుగులో జూనియర్, మాస్ జాతర, లెనిన్, తమిళంలో పరాశక్తి సినిమాలలో శ్రీలీల నటిస్తున్నారు.

టాప్ బ్రాండ్స్‌కు అంబాసిడర్‌గా సినిమా హిట్, ఫ్లాపులతో సంబంధం లేకుండా శ్రీలీల వరుస అవకాశాలు అందుకుంటున్నారు. ఇక బ్రాండ్ అండార్స్‌మెంట్స్‌తోనూ ఈ ముద్దుగుమ్మ భారీగా సంపాదిస్తోందట. న్యూడ్ స్కిన్ కేర్, అమృత గ్రూప్, ప్రెస్టా వుమెన్స్ వేర్, నీరూస్ తదితర బ్రాండ్స్‌కు శ్రీలీల అంబాసిడర్‌గా వ్యవహరిస్తున్నారు. తాజాగా శ్రీలీల అండార్స్‌మెంట్స్ కెరీర్‌లోనే మైల్ స్టోన్ అనదగ్గ ఆఫర్ వచ్చింది.

శ్రీలీలతో యూకే కంపెనీ డీల్ పర్సనల్ కేర్, కాస్మోటిక్స్, ఫ్రాగ్‌రెన్సెస్ విభాగంలో ప్రపంచంలోని అగ్రగామి సంస్థల్లో ఒకటైన యార్డ్లే లండన్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా ఎంపికయ్యారు. లండన్ కేంద్రంగా పనిచేస్తున్న ఈ కంపెనీకి దాదాపు 255 ఏళ్ల చరిత్ర ఉండగా.. ప్రపంచంలోని అత్యంత పురాతన కంపెనీల్లో ఒకటిగా యార్డ్లేకు పేరుంది. 2009లో యార్డ్లేను భారత కార్పోరేట్ దిగ్గజం విప్రో ఎంటర్‌ప్రైజెస్ కొనుగోలు చేసింది. ఇంతటి చరిత్ర కలిగిన ఈ సంస్థలోని ఫ్రాగ్‌రెన్సెస్ విభాగానికి గాను భారత్‌లో శ్రీలీల ప్రమోట్ చేయనుండటం విశేషం.

పారితోషికం ఎంతంటే? అయితే ఇందుకు గాను శ్రీలీల ఎంత మొత్తంలో పారితోషికం అందుకుంటున్నారన్నది తెలియరాలేదు. ప్రస్తుతం బ్రాండ్ ప్రమోషనింగ్ కోసం రూ.50 లక్షల నుంచి రూ.75 లక్షల మధ్య శ్రీలీల ఛార్జ్ చేస్తుండటంతో ఇది కూడా అదే స్థాయిలో లేదా ఆపైనా ఉండే అవకాశం ఉందని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. యార్డ్లే నుంచి శ్రీలీల పారితోషికంగా ఎంత మొత్తం వసూలు చేస్తున్నారనే దానిపై త్వరలోనే మరిన్ని వివరాలు తెలిసే అవకాశం ఉంది.




# చిరంజీవికి అలా.. బాలయ్యకు ఇలానా? అల్లు అరవింద్‌నే అడగండి..



మెగా ఫ్యామిలీ, అల్లు కుటుంబానికి మధ్య విభేదాలు తారాస్థాయికి చేరుకొన్నాయనే విషయాల గురించి మీడియాలో ఎక్కువగా చర్చ జరుగుతున్నది. ఈ రెండు కుటుంబాలు నర్మగర్భంగా మాట్లాడే తీరు ఆ వివాదాస్పద అంశానికి బలం చేకూరేలా కనిపిస్తుంటుంది. అయితే సాధారణ ప్రజలకు ఆ కుటుంబాల మధ్య గతంలో ఉన్న సఖ్యత, బంధాలు లేవనే అపోహ మాత్రం ఏర్పడింది. అయితే ఈ విషయాలపై రెండు కుటుంబాలకు ఆప్తుడైన తండేల్ నిర్మాత బన్నీ వాసు వెల్లడించిన వివరాల్లోకి వెళితే..

ఇటీవల కాలంలో అల్లు ఫ్యామిలీకి నందమూరి బాలకృష్ణ అత్యంత చేరువైనట్టు బయట వాళ్లకే కాకుండా సినిమా వర్గాలకు అనిపిస్తుంది. అయితే ఈ క్రమంలో బాలయ్యకు పద్మభూషణ్ అవార్డు రావడంపై అన్ని వర్గాల నుంచి స్పందన వ్యక్తమైంది. అయితే సినీ పరిశ్రమ ఈ సందర్భాన్ని పురస్కరించుకొని భారీ సమావేశాన్ని ఏర్పాటు చేసి.. ఆయనకు సన్మానం చేయాలనే ఆలోచనలో సినిమా పరిశ్రమ ఉందనే వార్త ఫిలిం నగర్‌లో చక్కర్లు కొడుతున్నది.


అయితే బన్నీ వాసును ఈ విషయంపై మెగాస్టార్ చిరంజీవికి పద్మభూషణ్ వస్తే ఎలాంటి సన్మానం చేయలేదు. మెగా హీరోలు, మెగా కుటుంబం పెద్దది అనే ఫీలింగ్ ఇండస్ట్రీలో ఉంది. ఆ సన్మాన కార్యక్రమాన్ని ఎందుకు నిర్వహించలేదని మీడియా అడిగిన ఓ ప్రశ్నకు ఆయన సరైన రీతిలో స్పందించారు.

పద్మ భూషణ్ అవార్డు అందుకొన్నందుకు చిరంజీవికి సన్మానం చేయకపోవడం.. బాలకృష్ణకు చేయాలనే ప్లాన్ చేయడం లాంటి విషయాలను అరవింద్ గారి లాంటి పెద్ద వాళ్లను అడిగితే బాగుంటుంది. అది చాలా పెద్ద విషయం. నా వయసుకు, నా స్థాయికి మాట్లాడే విషయం కాదు. అరవింద్ గారినే అడిగితే మంచింది. ఈ పరిస్థితుల్లో నేను ఏం మాట్లాడినా బాగుండదు. ఆ విషయం గురించి నేను మాట్లాడితే కరెక్ట్ కాదు అంటూ బన్నీ వాసు తప్పించుకొన్నారు.

నంద్యాల వివాదం తర్వాత నాకు, పవన్ కల్యాణ్‌కు మధ్య గ్యాప్ వచ్చిందనే విషయం సరికాదు. అందులో వాస్తవం లేదు. పవన్ కల్యాణ్ మెచ్యూరిటీ లెవెల్స్ వేరేగా ఉంటాయి. ఆయన ఇలాంటి విషయాలను మనసులో పెట్టుకోని చూడరు. ఎవరు ఏం చేస్తున్నారు? ఎవరు ఎలాంటి వారు? అనేది ఆయనకు ఫుల్లుగా క్లారిటీ ఉంది. నా విషయంలో ఆయన బన్నీతో కలిపి చూడరు. పార్టీకి ఏం చేస్తున్నాను? పార్టీ కోసం ఎలా ఉంటున్నారనేది ఆయన చూస్తారు అని బన్నీ వాసు వివరణ ఇచ్చారు.

# మహేష్ బాబు వదిలేసిన 1800 కోట్ల సినిమా.. థియేటర్లు బద్దలయ్యేవి.. ఆ మూవీ ఏంటంటే?





సూపర్ స్టార్ మహేష్ బాబు ప్రస్తుతం ఇండియాస్ బిగ్గెస్ట్ డైరెక్టర్ ఎస్ఎస్ రాజమౌళి దర్శకత్వంలో నటిస్తున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం హైదరాబాద్ లోనే మూడవ షెడ్యూల్ జరుగుతోంది. చిత్రీకరణ విషయంలో మాత్రం జక్కన్న ఎస్. ఎస్. ఎం.బి 29 సినిమాను శరవేగంగా కొనసాగిస్తున్నారు. బాలీవుడ్ స్టార్ బ్యూటీ ప్రియాంక చోప్రా హీరోయిన్ గా నటిస్తున్న విషయం తెలిసిందే. మలయాళం సూపర్ స్టార్ పృథ్వీరాజ్ సుకుమారన్ కీలక పాత్రలో నటిస్తున్నారని తెలుస్తోంది. ఇదిలా ఉంటే మహేష్ బాబు చివరిగా గుంటూరు కారం చిత్రంతో ప్రేక్షకులను అలరించిన సంగతి తెలిసిందే. అది సూపర్ స్టార్ మహేష్ బాబు ఇప్పటివరకు రెగ్యులర్ క్యారెక్టర్లలోనే నటిస్తూ వచ్చారు. కానీ అభిమానులు మాత్రం ఆయనను పవర్ఫుల్ రోల్స్ లో చూడాలని ఎంతగానో ఆశిస్తున్నారు. ఈ క్రమంలోనే మహేష్ బాబు వదిలేసుకున్న 1870 కోట్ల సినిమా గురించి తాజాగా న్యూస్ బయటకు వచ్చింది. ఆ సినిమా చేసి ఉంటే మాత్రం మహేష్ బాబు ఇండియా ను షేక్ చేసే వారిని సినీ ప్రముఖులు అభిప్రాయపడుతున్నారు.

ఇంతకీ ఆ సినిమా ఏంటో తెలిస్తే అందరూ షాక్ అవ్వాల్సిందే. క్రియేటివ్ డైరెక్టర్ సుకుమార్, ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ కాంబినేషన్లో వచ్చిన పుష్ప చిత్రమే కావడం విశేషం. అయితే ఈ సినిమాకు మొదట హీరోగా మహేష్ బాబు అని అనుకున్నట్టుగా ఇప్పుడు తెలుస్తోంది. కానీ మహేష్ బాబు ఆ సినిమాలు వదులుకోవడంతో అల్లు అర్జున్ వద్దకు వెళ్లిందని ఫిల్మ్ సర్కిల్స్ లో గుసగుసలు నడుస్తున్నాయి. ఇక అల్లు అర్జున్ టెర్రిఫిక్ పెర్ఫార్మెన్స్ తో పుష్ప, పుష్ప 2 చిత్రాలు ఎంతటి సెన్సేషన్ క్రియేట్ చేశాయో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు.

రీసెంట్ గా వచ్చిన పుష్ప 2 చిత్రం ఏకంగా బాక్సాఫీస్ రికార్డులను తిరగరాసింది. 1870 కోట్లు గ్రాస్ కలెక్ట్ చేసి ఇండియాలోనే హైయెస్ట్ గ్రాస్ కలెక్ట్ చేసిన రెండవ సినిమాగా రికార్డు సెట్ చేసింది. బాహుబలి 2 సాధించిన బాక్సాఫీస్ కలెక్షన్లు 1810 కోట్లను దాటేసి మరి ఈ రికార్డును సెట్ చేయడం సెన్సేషన్ గా మారింది. మన వైపు అల్లు అర్జున్ కు పుష్ప పాత్రలో నటించినందుకు ఏకంగా బెస్ట్ యాక్టర్ విభాగంలో నేషనల్ అవార్డు వరించిన సంగతి తెలిసిందే. ఇక నెక్స్ట్ పుష్ప 3 కూడా రాబోతుంది. ఆ పార్ట్ లో విజయ్ దేవరకొండ నటిస్తారని తెలుస్తోంది.

అయితే ఇంతటి సెన్సేషన్ క్రియేట్ చేసిన పుష్ప చిత్రాన్ని మహేష్ బాబు ఎందుకు వదులుకున్నారా అన్నది ఇప్పుడు మిలియన్ డాలర్ క్వశ్చన్ గా మారింది. అయితే పుష్ప చిత్రం ప్రారంభానికి ముందు మహేష్ బాబు ఇంట్లో వరుసగా విషాదాలు నెలకొనడం, గుంటూరు కారం చిత్రం తర్వాత ఎస్ఎస్ రాజమౌళి తో సినిమాకు కమిట్ అవ్వడమే కారణం అని తెలుస్తుంది. ఇక పుష్ప చిత్రమే కాదు, శంభాజీ మహారాజ్ జీవిత కథతో వచ్చిన చావా చిత్రాన్ని కూడా మహేష్ బాబు వదిలేసారంట. ఈ హిస్టారికల్ ఫిలిం లో మహేష్ బాబు నటించిన మాత్రం మరింత బీభత్సం సృష్టించే వారిని ఫ్యాన్స్ అభిప్రాయపడ్డారు. ఇలా తన ముందుకు వచ్చిన రెండు బ్లాక్ బస్టర్ మూవీస్ ను మహేష్ బాబు వదులుకోవడం ఆసక్తికరంగా మారింది. ఎస్. ఎస్. ఎం.బి 29 తో మాత్రం ఇండియన్ బాక్సాఫీస్ రికార్డులను చెల్లాచెదురు చేస్తారని ఫ్యాన్స్ నమ్ముతున్నారు. ఆ ప్రాజెక్టుకు మార్కెట్లోనూ భారీ డిమాండ్ ఉండింది.

# భైరవం మూవీ రివ్యూ అండ్ రేటింగ్

వీపురంలో జమీందార్ వంశానికి చెందిన గజపతి (మనోజ్ మంచు)కి గ్రామంలో పేరు ప్రతిష్టలు ఉన్నప్పటికీ.. పేదరికం వెంటాడుతుంటుంది. గజపతికి తన ఊరిలోనే పెద్దరికాన్ని ప్రదర్శించే వరద (నారా రోహిత్), అనాథగా బతికే శ్రీను (బెల్లంకొండ శ్రీను) ప్రాణస్నేహితులుగా ఉంటారు. ఇదిలా ఉండగా, ఆ గ్రామంలోని ఆలయ ధర్మకర్తగా గజపతి నానమ్మ (జయసుధ) ఉంటారు. ఆలయ భూములు కాజేయడానికి మంత్రి (శరత్ లోహితస్య) పన్నాగం పన్నుతాడు.

అనాథ అయినప్పటికీ శ్రీనును కన్నబిడ్డగా ప్రజలు ఎందుకు చూస్తారు? శ్రీనుతో వెన్నెల (అదితి శంకర) లవ్ ట్రాక్ ఎలా సాగింది? గజపతిని భార్య నీలిమ (ఆనంది) ఎలా వేధించింది. భార్య ఒత్తిళ్లకు గజపతి తన మనసును ఎలా మార్చుకొన్నాడు. ప్రాణస్నేహితులుగా ఉండే గజపతి, వరద, శ్రీను మధ్య మంత్రి ఎలా చిచ్చు పెట్టారు. వరద స్నేహం కోసం ప్రాణాలిచ్చేంత ప్రేమ ఉన్న గజపతి తన స్నేహితులకు ఎందుకు ఎదురు తిరిగాడు? వరద, గజపతి, శ్రీను మధ్య విభేదాలు ఎలాంటి పరిస్థితులకు దారి తీశాయి? అనే ప్రశ్నలకు సమాధానమే భైరవం సినిమా కథ.

పోలీస్ ఇన్స్‌పెక్టర్ (సంపత్ రాజ్) తన ఉద్యోగానికి రాజీనామాను పై అధికారికి సమర్పించడంతో సినిమా హై నోట్‌లో మొదలవుతుంది. తన రాజీనామాకు కారణం చెప్పడం మొదలు పెట్టడంతో దేవీ పురంలో ముగ్గురు ప్రాణ స్నేహితుల కథను ఎమోషనల్‌గా దర్శకుడు ప్రారంభించాడు. ముగ్గురు హీరోల ఇంట్రడక్షన్, ఎలివేషన్స్‌ను బాగానే డిజైన్ చేశాడు. ఆ తర్వాత శ్రీను ప్రేమ కథ, వరద, గజపతి ఫ్యామిలీ మధ్య ఉండే అన్యోన్యతను, కథను ఎస్టాబ్లిష్ చేయడానికి కాస్త టైమ్ ఎక్కువగా తీసుకొన్నట్టు అనిపిస్తుంది. ఫస్టాఫ్‌ను రెగ్యులర్, రొటీన్ ఫార్మాట్‌తో నడిపించినప్పటికీ.. ఇంటర్వెల్ ముందు పవర్‌ఫుల్ ఎపిసోడ్‌తో తొలిభాగాన్ని ముగించి సెకండాఫ్‌పై ఆసక్తిని పెంచాడు.

అయితే ముగ్గురు హీరోల మధ్య ఎమోషన్స్, బాండింగ్‌ను బలంగా ఎస్టాబ్లిష్ చేయాల్సి ఉన్నప్పటికీ.. ఆ దిశగా ప్రయత్నం సరిగా చేయలేదనే ఫీలింగ్ కలుగుతుంది. భావోద్వేగంతో చెప్పాల్సిన సన్నివేశాల్లో యాక్షన్ నింపడం వల్ల సినిమాలో సోల్ కాస్త మిస్ అయిందనిపిస్తుంది. ఇలాంటి లోపాలు ఉన్నప్పటికీ.. మామిడితోట సీన్ నుంచి మూవీలో సన్నివేశాలు నెక్స్ట్ రేంజ్‌లోకి వెళ్తాయి. క్లైమాక్స్ సన్నివేశాలను చిత్రీకరించిన తీరు విజయ్ కనకమేడల ప్రతిభ ఎంతో తెలుస్తుంది. సెకండాఫ్‌ను ఇంకాస్త బెటర్‌గా డిజైన్ చేయాల్సిందనే ఫీలింగ్ కలుగుతుంది. నటీనటుల ఫెర్ఫార్మెన్స్ విషయానికి వస్తే.. బెల్లంకొండ శ్రీనివాస్ ఈ సినిమాకు బ్యాక్ బోన్‌గా నిలిచాడు. సినిమాలోని ఎమోషనల్ కంటెంట్‌ను తన పాత్ర ద్వారా బాగా ఎలివేట్ చేశాడు. నటుడిగా మరింత మెచ్యూరిటీని చూపించాడు. ప్రీ క్లైమాక్స్ నుంచి క్లైమాక్స్ సన్నివేశాల్లో తనలోని నట విశ్వరూపాన్ని చూపించే ప్రయత్నం చేశాడు. నారా రోహిత్, మనోజ్‌తో పాత్రలతో మమేకమై మంచి బాండింగ్‌ను ఆన్ స్క్రీన్‌పై ఎలివేట్ చేశాడు. ఇక మనోజ్ మంచు నటుడిగా మరో రేంజ్ పెర్ఫార్మెన్స్ చేశాడు. కాస్త విరామం తీసుకొన్నప్పటికీ.. సూపర్ క్యారెక్టర్‌తో రీ ఎంట్రీతో అదరగొట్టాడు. ఇండస్ట్రీలో తన టైమ్ స్టార్ట్ అయిందని గజపతి పాత్ర ద్వారా చాటి చెప్పాడు. నారా రోహిత్ విషయానికి వస్తే.. వరద పాత్రలో హుందాగా కనిపించాడు. తన పాత్రకు ఎంత ఎమోషన్ కావాలి? ఎంత యాక్షన్ కావాలో అంతే సమతుల్యాన్ని పాటించి సటిల్‌గా స్క్రీన్ పై కనిపించాడు. ఇక నాన్నమ్మగా జయసుధ పాత్ర అంతంత మాత్రమేగానే ఉన్నప్పటికీ.. స్క్రీన్ మీద కనిపించినంత సేపు ఆమె ప్రజెన్స్ బాగుంది. ఈ సినిమా కథను నడిపించే పాత్రలో నీలిమగా ఆనంది నటన బాగుంది. కేవలం గ్లామర్ పరంగానే కాకుండా ఆనంది పాత్రల స్వరూపాన్ని, సినిమా కథ దిశను మార్చే పాత్రలో ఒదిగిపోయింది. ఇక నారా రోహిత్ భార్య పాత్రలో పూర్ణిమగా దివ్య పిళ్లై ఎమోషనల్ కంటెంట్‌ను సినిమాకు అందించే విధంగా పెర్ఫార్మ్ చేశారు. వెన్నెల కిషోర్ కామెడీ పెద్దగా వర్క్ కాలేదు. సంపత్ రాజ్, శరత్, అజయ్, ఇతర పాత్రలు సినిమాలో గుర్తుంచుకొనే పాత్రల్లో కనిపించారు.

టెక్నికల్ అంశాల విషయానికి వస్తే.. ఈ సినిమాకు శ్రీ చరణ్ పాకాల మ్యూజిక్ ప్రధానమైన బలంగా మారింది. బ్యాక్ గ్రౌండ్ స్కోర్‌తోనే కాకుండా హీరోల ఇంట్రడక్షన్ సాంగ్ సంక్రాతి పాట, అలాగే వెన్నెల, గిచ్చు గిచ్చు సాంగ్ ఆడియో పరంగా ఫుల్ జోష్‌ను కలిగిస్తే.. తెర మీద అదే జోష్‌ను చూపించారు. ఇక ఈ సినిమాలో మంచి మాస్ యాక్షన్ ఎపిసోడ్స్ ఉన్నాయి. వాటితో గ్రామంలోని వాతవరణాన్ని హరి కె వేదాంతం చక్కగా, చాలా సహజంగా చిత్రీకరించాడు. కేకే రాధామోహన్ ఈ మూవీని రాజీ లేకుండా మంచి క్వాలిటీతో సినిమాను అందించారు. ప్రొడక్షన్ వాల్యూస్ హై స్టాండర్డ్‌లో ఉన్నాయి. కంటెంట్‌పై మరింత దృష్టిపెట్టి ఉంటే బెస్ట్ మాస్ యాక్షన్ మూవీ అయి ఉండేదనిపిస్తుంది. తమిళంలో సూపర్ హిట్ అయిన గరుడన్ సినిమాకు భైరవం రీమేక్. ఈ సినిమాలో అన్ని రకాలు ఎమోషన్స్ ఉంటాయి. కొన్ని చోట్ల భావోద్వేగాలు లోపించాయి. యాక్షన్ పార్ట్ సినిమా ఫ్లేవర్‌ను మార్చేసింది. పాటల బాగున్నప్పటికీ వాటి ప్లేస్‌మెంట్ సరిగా లేకపోవడం వల్ల మంచి ఫ్లోలో వెలుతున్న స్టోరికి బ్రేకులు వేశాయా? అనిపిస్తుంది. ఈ సినిమా పక్కా మాస్ ఎంటర్‌టైనర్. బెల్లంకొండ శ్రీను, నారా రోహిత్, మనోజ్ మంచు ఫెర్ఫార్మెన్స్ ఈ సినిమాకు హైలెట్. కథ పరంగా పాత కథే.. కాకపోతే డిఫరెంట్‌గా చేయాలన్న ప్రయత్నం కొంత ట్రాక్ తప్పింది. టోటల్‌గా ఈ సినిమాను థియేటర్‌లో ఓసారి చూసేయొచ్చు అనేది నా అభిప్రాయం.




PRINTED, PUBLISHED & and OWNED by T VIJAYANAND, And PRINTED at M/S JBN PUBLICATIONS, # 2/381-A - RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. Published at M/S JBN PUBLICATIONS, # 2/381-A, RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. PIN - 515411. Editor T VIJAYANAND, RNI NO: APTEL/2015/72694. Cell : 8886090199. E-mail ID : ananthaprabha@gmail.com